RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 26 శనివారం సంపుటి : 29 సంచిక : 96




2లో

# మలేరియా అవగాహన ర్యాలీ

## కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో పదవులు



- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్25): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే ఎస్ ఎస్ నమోదులో నియోజకవర్గంలో 91 శాతంతో జిల్లాలో 2 వ స్థానంలో నిలిచామని, రాబోయే వారం రోజులలో పార్టీ అంతర్గత కమిటీలు, గ్రామ కమిటీలు పూర్తి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని 2లో

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థినికి సన్మానం




అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 25): ఇటీవల ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో భవనాసి వెంకట రామాంజనేయులు కుమార్తె భవనాసి వెంకట సాయి మోహిత గిద్దలూరు సాహితీ కాలేజీ లో చదువుతూ 465/470 సాధించి స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించిన విషయము తెలిసిందే. గిద్దలూరు పట్టణ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఏస్ రామ చంద్రుడు,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ గర్రె సాహితీ తదితరులు మంచి ఫలితం సాధించిన విద్యార్థిని మోహితను శాలువా తో సన్మానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సూరే నాగేశ్వర రావు, మునగనూరి సత్యనారాయణ, కొప్పరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ జనసేన ర్యాలీ







అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్25): పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మార్కాపురం జనసేన పార్టీ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో జమ్ముకాశ్మిర్ లో పహాల్ గావ్ లో ఉగ్రవాదుల దాడికి అమరులైన వారికి నివాళులు అర్పిస్తు నిరసన ర్యాలీ నిర్వహించారు. మొదటిగా దాడికి గురైన మృతుల పట్ల మౌనం పాటించి, అదే దాడిలో మరణించిన జనసేన కార్యకర్త సోమిశెట్టి మధుసుధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు తెలియజేయడం జరిగింది.అనంతరం ర్యాలీ నిర్వహించి కంభం రోడ్డు కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదులు ఎక్కడ ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని,శాంతియుత భావంతో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్న మన భారతదేశంలో ఇలాంటి ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, కులాలకు, మతాలకతీతంగా ప్రతీ ఒక్కరూ మృతి చెందిన మన భారతీయుల కుటుంబాలకు భరోసానివ్వాలని,ఎన్డీఏ ప్రభుత్వం నేతృత్వంలో భారత ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, తర్లుపాడు మండల నాయకులు వెలుగు కాశీరావు,జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీను ఆవుల వెంకట్,బట్టగిరి మురళీధర్ రెడ్డి, కొండెబోయిన సునీల్, రసూల్, జనసేన వీర మహిళలు సురే సువర్ణ జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకి అండగా ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్నిన్యూస్, యర్రగొండపాలెం(ఏప్రిల్25): రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా త్రిపురాంతకం మండల వైసీపీ యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యూత్ అధ్యక్షుడు ఆళ్ల కృష్ణారెడ్డి అక్రమ అరెస్ట్ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఈ అరెస్ట్ ని తీవ్రంగా ఖండించారు. స్థానిక పుల్లచెరువు ఎస్సైతో మాట్లాడి వెంటనే స్టేషన్ నుండి విడుదల చేయించారు. కార్యకర్తలు కోసం ఎమ్మెల్యే స్పందించే విధానంచూసి నియోజకవర్గ ప్రజలు,కార్యకర్తలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## మలేరియా అవగాహన ర్యాలీ


మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 25): ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మార్కాపురం లోని పట్టణ ఆరోగ్య కేంద్రం నందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కే పద్మావతి ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. పద్మావతి మాట్లాడుతూ మలేరియా వ్యాధి వ్యాప్తి నివారణ గురించి వివరించారు. డా. శ్రావణ తేజ మాట్లాడుతూ మలేరియా నివారణ కు తీసుకోవలసిన జాగ్రతలు దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి,దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు తొడుక్కోవాలని తెలియజేశారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్ నాగేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా చేసుకోవాలని, మురికి నీటి కాల్వలో దోమలు పెరగకుండా ఉండాలంటే కిరోసిన్ గానీ, మడ్డి ఆయిల్ గానీ వాడటం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని తెలియజేసారు. మలేరియా జ్వరానికి సరియైన పద్ధతిలో తొందరగా చికిత్స తీసుకోవడం ద్వారా మరణాలను నివారించు కోవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు ఎన్ ఆవులయ్య, బి యశోద,టి బి యూనిట్ స్టాఫ్ గోవిందరాజులు, లక్ష్మీ రెడ్డి , పట్టణం లోని ఏ ఎన్ ఎం లు,ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

## కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో పదవులు

మొదటి పేజీ తరువాయి

గుర్తించి అర్హులైన వారికే పార్టీ పదవులను నియమించుకోవాలని నాయకులను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని ప్రజలలో తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్



- ఎరిక్షన్ బాబు కు సమస్యలను చెప్పుకున్న ప్రజలు
- సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్ 25): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. యర్రగొండపాలెం ప్రజలు తమ తమ సమస్యలను ఎరిక్షన్ బాబు కు విన్నవించు కున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చినఅర్జీలను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎరిక్షన్ బాబు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న కొంగలవీడు సర్పంచ్




అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్25): మండలంలోని కొంగలవీడు గ్రామ సర్పంచ్ లక్ష్మీప్రసన్న ఉత్తమ సర్పంచ్ ప్రశంస అవార్డు పత్రాన్ని అందుకున్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి విషయంలో అంకిత భావం ప్రదర్శిస్తూ గ్రామపంచాయతీని అభివృద్ధికి కృషిచేసిన లక్ష్మీ ప్రసన్నను అభినందిస్తూ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వీరభద్రాచారి, టిడిపి నాయకులు నూకసాని బాలాజీ కొంగల వీడు సర్పంచు కు ప్రశంస పత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీ పంచాయతీని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ లక్ష్మీప్రసన్న అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా నెహ్రూ బజార్ షిర్డీ సాయి బాబా మందిర వార్షికోత్సవం






అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్25): నెహ్రూ బజార్ శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం 29 వ ప్రతిష్ట వార్షికోత్సవము ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మహా గణపతి, శ్రీ షిర్డీ సాయి బాబా, దత్తాత్రేయ మూర్తులు కు ఏకాదశి రుద్రాభిషేకం, షోడసోపచార పూజలు, అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. ఆ తదుపరి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మందిర అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కార్యదర్శి గోపాలుని హరి హర రావు, కోశాధికారి పి ఎల్ ఎన్ వి నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ రామడుగు నాగ గోపి, కమిటీ సభ్యులు కృష్ణ మోహన్, కరీం, సురే నాగేశ్వర రావు, విజయ్ మహిళా సంఘ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీ లతో నిరసన




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్25): జమ్ము కాశ్మీర్ లోని పెహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం స్థానిక జామియా మజీద్ ఆవరణంలో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెహల్గాం మృతుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని జరిగిన ఈ దాడి దేశ భద్రతకు పెను సవాలు విసురుతోందని,ఇలాంటి చర్యలను యావత్తు సమాజం ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

పంతులు మెస్

ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్25):స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్ట్ తదితరులు పాల్గొన్నారు. మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా అంతం మన పంతం దోమకాటు పెనుముప్పు దోమ పుట్టరాదు దోమకుట్ట రాదు అని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జగదీష్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ఇంటి ముందు మురుగు కాలువ లో నీరు ఎప్పటికప్పుడు పారే విధంగాచూడాలని, పాత టైర్లు,కొబ్బరి బోండాలను తగలవేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతిఆరోత్య కార్యకర్త చేయాలని అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఆశ కార్యకర్త ప్రతిరోజు ప్రతి ఇంటిని సందర్శించి జ్వరం తుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్,హెల్త్ సూపర్వైజర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.




## పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ మేడే ను జయప్రదం చేయండి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 25):ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు సిఐటియు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ తరగతుల్లో ప్రపంచీకరణ కార్మిక వర్గం పై ప్రభావం జి శ్రీనివాసులు, కార్మిక వర్గం పార్టీల వైఖరి అనే అంశంపై సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే ను ఘనంగా నిర్వహించాలని 8 గంటల పని విధానం కోసం జరిగిన పోరాట ఫలితంగా మేడే ను సాధించుకున్నామని అన్నారు. పెట్టుబడుదారుల లాభాల కోసం 8 గంటల పనిని తూట్లు పొడుస్తూ 12 గంటలకు పని చేస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే విధంగా, కార్మిక చట్టాలను మార్పు చేస్తున్నారని ఆయన అన్నారు. కార్మిక చట్టాల మార్పుతో సంఘం పెట్టుకొని హక్కు, కనీస వేతనం హక్కు, సమ్మె చేసే హక్కు వంటి హక్కులను పూర్తిగా కోల్పోతామని ఆయన అన్నారు. కార్మిక చట్టాల సవరణ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్స్, పార్ట్ టైం, ఫిక్స్ టరం వంటి పేర్లతో తక్కువ వేతనంతో ఎటువంటి హక్కు లేకుండా కార్మికులను చేత వెట్టి చాకిరి చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ల లబ్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను దోపిడీని తీవ్రతరం చేసే విధానాలకు వ్యతిరేకించాలని అందుకు జరుగుతున్న పోరాటాల్లో కార్మిక వర్గం పాల్గొనాలని, మేడేలో పాల్గొని కార్మిక వర్గా ఐక్యత చాటి చెప్పాలని ఆయన అన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా సిఐటియు టౌన్ అధ్యక్షులు కే సుబ్బరాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, మండల నాయకులు జమ్ముల నాగరాజు, రామిరెడ్డి, భూలక్ష్మి, కోటమ్మ, చెన్నకేశవులు యూసఫ్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## దివ్యాంగునికి ఆటో అందజేసిన కలెక్టర్



అగ్నిన్యూస్,ఎర్రగొండపాలెం(ఏప్రిల్25): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎర్రగొండపాలెం మండలానికి చెందిన దివ్యాంగుడైన వెన్న వెంకట్ రెడ్డికి వారి జీవనాధారం కోసం ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటో ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. సదరు ఆదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా గనులు మరియు దివ్యాంగుల శాఖ సమన్వయంతో సదర ఆటోను కొనుగోలు చేసి, లబ్ధిదారుడికి కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఏడి, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జి అర్చన, ముఖ్య ప్రణాళిక అధికారి, సమాచార సాంకేతిక అధికారలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సమస్యలను పరిష్కరించండి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్25):గ్రంథాలయ స్థల సమస్యలను పరిష్కరించాలని ఎర్రగొండపాలెం గ్రంథాలయ పాలకురాలు ఝాన్సీ గ్రంథాలయ చైర్మన్ కు విన్నవించారు. గతంలో గ్రంథాలయానికి నాడు స్థలం మంజూరు చేశారని కానీ స్థలాన్ని పలువురు అధికారులు ఆక్రమితం చేశారంటూ చైర్మన్‌కి విన్నవించారు.నిత్యం గ్రంథాలయానికి చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని కానీ సక్రమమైన స్థలం లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నట్లు ఆమె చైర్మన్ కు విన్నవించారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని గ్రంథాలయానికి మంజూరు చేసిన స్థలాన్ని రెవెన్యూ అధికారులు సత్వరమే అందజేసేలా చర్యలు చేపట్టాలని ఆమె చైర్మన్ కు తెలిపారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయండి



– తీగలేరు సర్వే కొరకు నిధులు కేటాయించాలి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 25): పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి, టీ5 కాలువను పుల్లలచెరువు వరకు పొడిగించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత జీవనాడి అయిన పూల సుబ్బయ్య వెలుగొండ పోజెక్టుకు నిధుల కొరత వలన నత్తనడకన సాగుచున్నది. సదరు ప్రాజెక్టు పూర్తి కావాలంటే సుమారు 4000 కోట్లు అవసరమున్నదని సాంకేతిక నిపుణుల అంచనా.దురదృష్టవశాత్తు ఈ ఆర్థిక సంవత్సరం నిధులు కేటాయింపు చాలా స్పష్టంగా ఉన్నది. ఈ విధమైన నిధులతో 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయటం అసంభవమన్నారు. తమరు రాష్ట్ర ముఖ్యమంత్రితో,నీటి శాఖ మంత్రితో సంప్రదించి కనీసం 2000కోట్లు కేటాయించి యుద్ధపాతిపదికన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో గల తీగలేరు(టి5) కాలువను పుల్లలచెరువులోని చిన్నకండ్లేరు వరకు సర్వే నిర్వహించి, నిధులు కేటాయించి పనులు చేపట్టాలని,తీగలేరు వచ్చినట్లు అయితే సాగు, త్రాగు నీరు, కరువు కోరల నుంచి విముక్తి చెందటం కాక ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఖర్చు మిగులుతుందన్నారు. దానికి గాను వేసవిలో ట్యాంకర్లకు అయ్యే ఖర్చు, ముటుకుల లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ కి పెట్టే ఖర్చు ప్రభుత్వానికి మిగులు తుందన్నారు. సత్వరమే తీగలేరు పనులు చేపట్టాలని ఆయన కోరారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు ఉన్నారు.

## సృజనాత్మకతను వెలికితీయడమే సమరసత సేవా ఫౌండేషన్ లక్ష్యం





అగ్ని న్యూస్, మార్కాపురం(ఏప్రిల్ 25): బాలవికాస కేంద్రాల పిల్లల లోని సృజనాత్మకతను వెలికి తీయడమే సమరసత సేవా ఫౌండేషన్ లక్ష్యం అని జోనల్ ధర్మ ప్రచారక్ వెంగల్ రెడ్డి అన్నారు.పట్టణంలోని స్థానిక శుభం కన్వెన్షన్ హాల్లో ఉపాధ్యాయ కన్వీనర్ శివ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమరసత సేవా ఫౌండేషన్ బాలవికాస్ కేంద్రాల వార్షికోత్సవానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా ఎస్సీ ఎస్టీ మత్స్యకార పల్లెలో టీటీడీ ద్వారా దేవాలయం నిర్మించి ఆ కులం లో ఒకరిని ఎంపిక చేసి టీటీడీలో అర్చక శిక్షణ ఇచ్చి వారిని అర్చకులుగా కొనసాగించటం, ఆ కాలనీలో పిల్లలందరికీ చదువుతో పాటు సంస్కారం,ఆట,పాట, కళల బడి పేరుతో బాల వికాస్ కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగింది. సంవత్సరం మొత్తం మీద అక్కడ నేర్పించిన విషయాలను ఇక్కడ ప్రదర్శించడం ద్వారా వారిలో ధార్మిక చైతన్యం, వివిధ రకాల పాటలు పద్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారిలోని సృజనాత్మకతను వెలికి తీయడం సమరసత సేవా ఫౌండేషన్ లక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా మహిళా కన్వీనర్ ఏనుగుల పద్మావతి మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా చాలా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 80 మంది విద్యార్థిని విద్యార్థులకు బొంతల కృష్ణ, కోలగట్ల నిర్మల, ఏలూరు రామచంద్రారెడ్డి, గుంటక వనజాక్షి ల ఆధ్వర్యంలో పిల్లలకి పలు రకాల బహుమతులు, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సహ కన్వీనర్ తంగిరాల పద్మావతి, జిల్లా పరియోజన ప్రముఖ్ ఆరెపాటి శివశంకర్, జిల్లా ధర్మ ప్రచారక్ అవిసినేని రమణయ్య,ఖండ ధర్మ ప్రచారకులు మత్రునాయక్, అచ్యుతరావు,శ్రీనివాస్, దుర్గారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాతాజీలు శౌరమ్మ, తిరుపతమ్మ, రీనారాణి, శ్యామల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 25):

శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా గిద్దలూరు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ బీవి శేషగిరిరావు తెలియజేశారు. పట్టణంలోని స్టేషన్ రోడ్డు,నంద్యాల రోడ్డు, మెయిన్ బజార్ ,మార్కెట్ ఏరియా, గాంధీ బొమ్మ, రామాలయం వీధి ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుననీ, ప్రజలందరూ గమనించి సహకరించవలసిందిగా కోరారు.

# పది ఫలితాల్లో ప్రతిభ చూపిన భార్గవి ని అభినందించిన ఎకెవికె యాజమాన్యం



అగ్ని న్యూస్,ఒంగోలు (ఏప్రిల్ 25): జిల్లాలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 595 మార్కులు సాధించిన టంగుటూరు మండలము ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చిరంజీవి భార్గవిని శుక్రవారం ఏకేవీకే కళాశాల యాజమాన్యం వారు అభినందించారు. కళాశాల కార్యదర్శి పి చెంచు రామయ్య, జూనియర్‌డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి,వెంకట్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాక వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు అభినందించారు.



## నేడు హిందూ సంఘాల నిరసన కార్యక్రమం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఏప్రిల్ 24): పెహల్గామ్ లో జరిగిన మారణకాండలో అసువులు బాసిన అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని, నరమేధం సృష్టించిన ఉగ్రవాదులకు వెంటనే తగిన శిక్షలు వేయాలని కోరుకుంటూ ఎర్రగొండపాలెం లోని హిందువుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేస్తున్నట్లు హిందూ సంఘాల ప్రతినిధులు తెలిపారు. కొవ్వొత్తులతో నివాళులు అర్పించేందుకు భారతీయులందరూ కలిసి రావాలని కోరారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రతి హిందువు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నామని,ఈ కార్యక్రమం కులాలకు మరియు పార్టీలకు అతీతంగా హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు తప్పక పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. భారతదేశాన్ని గౌరవించే ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, కోనేటి దగ్గర గల ఆంజనేయ స్వామి దేవస్థానము నుంచి సాయంత్రం ఐదు గంటలకు ర్యాలీ ఉంటుంది అని అన్నారు.

## పహల్గాం మృతులకు నివాళులు అర్పించించిన టీడీపీ నాయకులు



అగ్ని,న్యూస్ :గిద్దలూరు (ఏప్రిల్ 24): కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఘటన యావత్ భారత దేశ ప్రజల యొక్క మనసులను కలిసి వేసింది. ఆ ఘటన పై గిద్దలూరు పట్టణం, అన్న క్యాంటీన్ సమీపంలోని బుద్దుని విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి పహల్గాం మృతులకు టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సంఘటనకు పాల్పడిన దోషులను బహిరంగంగా కఠినమైన శిక్ష విధించాలని, ఉగ్రవాదం నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మండలం అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుళరెడ్డి, కౌన్సిలర్లు బిల్లా రమేష్, బి చంద్రశేఖర్, షేక్ షేక్షావలి,పెద్దవలి, మరియు పట్టణం నాయకులు, కార్యకర్తలు పాల్గోని నివాళులు అర్పించారు.



# అమరులకు ఘన నివాళులు అర్పించిన మండల ప్రజలు







అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్25): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో కాశ్మీర్ ఉగ్రవాదుల దాడి కి అమరులైన వారికీ మద్దతుగా ఉగ్రవాదానికి నిరసనగా తర్లుపాడు బస్టాండ్ సెంటర్ నుండి ప్రధాన విధుల్లో తర్లుపాడు మండల యువత, తర్లుపాడు ప్రజలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. హిందూ ముస్లిం క్రైస్తవ సోదరుల ఐక్యత వర్ధిల్లాలి, భారత్ మాతాకీ జై అంటూ , ఉగ్రవాదం నశించాలి అనే నినాదాలతో నిరసన తెలిపారు. స్టాండ్ సెంటర్ లో మానవ హారం ర్వహించి అమరులైన వారి ఆత్మ ంతించాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు యువత, తర్లుపాడు మండల ప్రజలు పాల్గొన్నారు.






తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)